www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 07 మార్చి 2023

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గనవతెలంగాణ-రెబ్బెన



మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలో సింగిల్‌గూడ గ్రామంలో రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీయస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాస్‌గౌడ్, ప్యాక్స్ చైర్మన్ కార్నాదం సంజీవ్‌కుమార్, ఎంపీటీసీ పెసరు మధునయ్య, కోఆప్షన్ సభ్యుడు జమీరొద్దీన్ పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలల్లో ముందస్తు హోలీ వేడుకలు

నవతెలంగాణ-నస్పూర్



మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఆర్ఆర్ ప్రైవేట్ పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతోపాటు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రంగులతో పాఠశాలలో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రేగళ్ల ఉపేందర్ మాట్లాడుతూ హోలీ సంస్కృతిని పిల్లలకు తెలియజేశారు. అలాగే ఒకరికొకరు రంగులతో, రంగు నీళ్ల చల్లుకుంటూ కేరింతల కొడుతూ ఆనందంతో గంతులు వేశారు.

మహిళా దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మహిళలకు క్రీడాపోటీలు నిర్వహించారు. సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి స్వరూపరాణి పోటీలను ప్రారంభించారు. బలింద బాస్కెట్, షాట్‌పుట్, టాగ్ ఆఫ్ వార్ పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 8వ తేదీన గోలేటిలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో బహుమతులను ప్రధానం చేయనున్నారు. కార్యక్రమంలో లత గుప్తా, పద్మ స్వామి, సింగరేణి హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్, సేవా సమితి సభ్యులు రూప, లావణ్య పాల్గొన్నారు.

పర్యావరణ విద్య పరీక్ష ప్రశాంతం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సోమవారం నిర్వహించిన పర్యావరణ విద్య పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా డీఐఈఓ శ్రీధర్ సుమన్ పలు కేంద్రాలను సందర్శించి వివరాలు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రభుత్వరంగ, ప్రైవేటు మొత్తం 47 కళాశాలల్లో ఈ పరీక్ష జరిగిందన్నారు. అన్ని కళాశాలలా ప్రిన్సిపాళ్లు ముందస్తుగా ప్రశ్నాపత్రాలను డౌన్ లోడ్ చేసుకొని పరీక్ష నిర్వహించారని, జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం జనరల్ 4448 మందికి 4144 మంది హాజరయ్యారని. 320 మంది గైర్హాజరయ్యారన్నారు. ఒకేషనల్ విభాగంలో 788 మందికి 676 మంది హాజరయ్యారని, 112 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. ఎథిక్స్ సమాధాన పత్రాలు తెలుపు రంగులో, పర్యావరణ విద్య సమాధాన పత్రాల బండిళ్లు ఆకుపచ్చ బండిళ్లను ఇంటర్ విద్య కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

విద్యావనరుల కేంద్రాలు తనిఖీ



నవతెలంగాణ-కౌటాల

జిల్లా సెక్టోరల్ అధికారులు సోమవారం విద్యావనరుల కేంద్రాలను తనిఖీ చేశారు. సిర్పూర్ నియోజకవర్గంలోని చింతలమానెపెల్లి, కౌటాల, బెజ్జూర్ మండలాల్లో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న వివిధ పథకాలపై యూడైస్ ప్లేస్ ప్రక్రియను పరిశీలించడంతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణపై, మధ్యాహ్నభోజన నిర్వహణపై రికార్డులను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని సూచించారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారికి సూచించారు. ఈ బృందంలో జిల్లా సెక్టోరల్ అధికారులు రాథోడ్ సుభాష్, జి స్వర్ణలత, సత్యనారాయణ మూర్తి, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ అబీబ్ అలీ ఉన్నారు.

శాంతి సందేశకుడు మొహమ్మద్ ప్రవక్త

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మహమ్మద్ ప్రవక్త లోకానికి శాంతి సందేశం ఇచ్చారని దానిని అమలు చేస్తూ ముందుకు సాగాలని ముఫ్తి సాదిక్ ఉల్ ఇస్లాం సూచించారు. ఆదివారం రాత్రి పట్టణంలోని బజార్ వాడి చౌరస్తా వద్ద ఇమామ్ ఏ అజమ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నాతేయా మెహఫిల్ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మొహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడవాలని సేవ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మొహమ్మద్ ప్రవక్త చెప్పిన శాంతి మార్గం అనుసరించడంతోనే సమాజంలో మంచి జరుగుతుందని తెలిపారు. అనంతరం మైనారిటీ నాయకులు ముఫ్తి సాదిక్ ఉల్ ఇస్లాం ను సన్మానించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షబ్బీర్, సయ్యద్ నిసార్, అబ్దుల్ రహమాన్, అహ్మద్ బీన్ అబ్దుల్లా, సాజిద్, ఉబెద్ బీన్ యాహియ, ఇఫ్తేఖర్, షాకిర్, తాజ్, ఇమ్రాన్, జమిల్, ఖైఫ్, రహమాన్, అమన్ పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు

నవతెలంగాణ-నస్పూర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జీఎం కార్యాలయం ఎదుటగల సెంట్రల్ నర్సరీలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహిచారు. త్రో బాల్, టగ్ ఆఫ్ వార్, బాంబు బ్లాస్ట్ పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీలకు శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి,సేవా అధ్యక్షురాలు రాధా కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పోటీలలో శ్రీరాంపూర్ ఏరియాలో పని చేస్తున్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు మార్చి 8న శ్రీరాంపూర్ ఏరియాలోని ప్రగతి స్టేడియంలో గల సిఈఆర్ క్లబ్‌లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో బహుమతులను అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్ఓ టు జీఎం త్యాగరాజు, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమ రెడ్డి, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, డాక్టర్ స్వప్న, సీనియర్ పిఓ కాంతారావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తోట సురేష్ పాల్గొన్నారు.



ఇంటర్మీడియట్

పరీక్షలు సజావుగా నిర్వహించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా సాగేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 20 పరీక్ష కేంద్రాలలో విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పరీక్షల నిర్వహణ విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందు కోసం ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు రూట్‌మాప్ రూపొందించుకొని బస్సులు నడిపించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యాశాఖ పరిధిలో ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని, పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్య అధికారులు, సిబ్బందిని నియమించాలని, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ రాజేశ్వర్, డీఎస్పీ శ్రీనివాస్, ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ పాల్గొన్నారు.

ఎస్ఆర్పీ-3,3ఎ గనిలో లే ఆఫ్ ఎత్తివేత

నవతెలంగాణ-నస్పూర్



ఎస్ఆర్పీ-3,3ఏ గనిలో గత నెల 24వ తేదీ శుక్రవారం ప్రకటించిన లే ఆఫ్ సోమవారం ఎత్తి వేస్తున్నట్టు సింగరేణి అధికారులు ప్రకటించారు. డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జి వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ సేఫ్టీ కార్పోరేట్ గురువయ్య, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి, బెల్లంపల్లి రీజియస్ సేఫ్టీ జనరల్ మేనేజర్ జాస్ ఆనంద్, రెస్క్యూ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, డిఎంఎస్ మైనింగ్ సుప్రియ చక్రభర్తి, డిడిఎంఎస్ మైనింగ్ వెంకన్న , శ్రీ ప్రేమ్ కుమార్ సూచనల మేరకు గనిలో ఐదు రక్షణ గోడలను ఒక మీటరు మందముతో నిర్మించారు. డీఎంఎస్ అధికారుల సలహాలతో అన్ని రక్షణ చర్యలు తీసుకొని, సోమవారం రెండవ బదిలీ నుండి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఉద్యోగుల రక్షణలో సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ గుర్తు చేశారు. జనరల్ మేనేజర్ ఉద్యోగులతో మాట్లాడుతూ ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రక్షణ చర్యలను రక్షణ గోడలను కట్టడానికి సహకరించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, గని పిట్ కార్యదర్శి రెక్కల గోపాల్, గని ఏజెంట్ గోపాల్ సింగ్, గని మేనేజర్ సంతోష్ కుమార్, అన్ని యూనియన్ నాయకులు ఉద్యోగులు అధికారులకు జనరల్ మేనేజర్ ఈ సందర్భంగా అభినందించారు.

అక్రమ కలప రవాణ అరికట్టాలి

నవతెలంగాణ-కాసిపేట



ఆయా మండలాల్లో జరుగుతున్న అక్రమ కలప రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని అటవీ డివిజన్ అధికారులు సిబ్బందికి ఆదేశించారు. సోమవారం మండలంలోని దేవాపూర్ గ్రామంలో జన్నారం, మంచిర్యాల, ఆసిఫాబాద్ డివిజన్లలోని అటవి శాఖ అధికారులతో అడవుల సంరక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారం, మంచిర్యాల, ఆసిఫాబాద్ ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్లు మాధవరావు, విజయ్ కుమార్, వినయ్ కుమార్ సాహూ, నిఘా విభాగం ఎఫ్డీవో వేణుబాబు ఫారెస్ట్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. కలప తరలింపు చేసే వారిపై చర్యలు చేపట్టాలని, బైండోవర్లు చేయడం, రవాణా చేసి పట్టుబడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. 24 గంటల నిఘాతో పాటు నాకాబంది. బీటు పరిధిలో రాత్రి పెట్రోలింగ్ చేయాలని సూచించారు. అన్ని రేంజర్ల పరిధిలో సమన్వయంతో ఉంటూ అక్రమ కలప రవాణాను అడ్డుకట్ట వేయాలని సూచించారు. అక్రమ కలప రవాణా జరిగే ప్రదేశాల్లో చెకింగ్ పాయింట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసుల సహకారంతో అనుమానస్పద గ్రామాలలో వడ్రంగులు, టింబర్ డిపోలలో రైడ్లు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారులు అప్పలకొండ, రమేశ్, అనిత, స్వామి, రత్నాకర్ రావు, సుభాశ్, సంతోష్ పాల్గొన్నారు.

మహిళల దినోత్సవాన్ని విజప్రదం చేయాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన పట్టణంలోని స్థానిక ఠాగూర్ స్టేడియంలో నిర్వహించే ఆటల పోటీలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారయణతో కలిసి మాట్లాడారు. ఈ పోటీలను క్యాతనపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పట్టణ ఇన్‌ఛార్జి గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, రెవెల్లి ఓదెలు, యవనాయకులు మూర్తి పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక

రామకృష్ణాపూర్ : కాంట్రాక్ట్ కార్మిక సంఘానికి బెల్లంపల్లి రీజియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎండి అక్బర్ అలీ ఎన్నికయ్యారు. ఆదివారం భూపాలపల్లిలో ఏఐటీయూసీ రెండవ మహాసభలలో 350 మంది కార్మిక సంఘ ప్రతినిధులతో జరిగిన మహాసభలో ముస్కే సమ్మయ్య , శ్రీరాంపూర్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అఫ్రోజ్ ఖాన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఈ నాయకత్వం రీజియన్ లో ఉన్నటువంటి అన్ని ఏరియాలలో కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకత్వంతో ముందుకు సాదుతుందని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-వేమనపల్లి

మండలంలోని నీల్వాయి గ్రామానికి చెందిన తాళ్ల రమేష్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ చనిపోయారు. అతని దశ దినకర్మ కార్యక్రమనికి నేతకాని మహార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ హాజరై రూ.5000 ఆర్థిక సాయం అందచేశారు. అదే విధంగా సుంపుటం సర్పంచ్ కొండగుర్ల బాపు రూ.2000 అందచేశారు. ఈ సందర్భంగా దుర్గం రాజేష్ మాట్లాడుతూ నా సమాజానికి నేను ఎల్లవేళలా, ఆపదలో ఉన్నవారికి నా వంతు సహాయ సహకారలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో నేతకాని సంఘం నాయకులు రావుల తిరుపతి, జాడి రాజేష్, మండల అధ్యక్షుడు కుడుకల శ్రీనివాస్, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్, అనపర్తి యువరాజ్, విద్యార్థి నాయకులు కుమ్మరి సంతోష్ పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఆవిష్కార్ వారోత్సవాల ముగింపు

నవతెలంగాణ-కౌటాల

రాష్ట్రీయ ఆవిష్కార్ వారోత్సవాల ముగింపులో భాగంగా మండలంలోని గుండాయిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేల ఆరోగ్యంపై విద్యార్థులు అధ్యయనం చేశారు. పలు రకాల మట్టిని సేకరించి కృత్యాధార పద్ధతిలో నేల ఆమ్ల క్షార తటస్థ స్వభావాలను ప్రయోగాత్మకంగా తెలుసుకున్నారు. నేల నీటిని నిల్వ చేసుకొనే సామర్థ్యాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులు తెలుసుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు శ్యాంసుందర్ విద్యార్థులకు మరిన్ని ప్రయోగాల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గావుడె హన్మంతు ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్యాడర్ మీట్‌కు బయలుదేరిన శ్రేణులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరగనున్న క్యాడర్ మీట్‌కు సీపీఐ (ఎంఎల్)రెడ్ స్టార్ జిల్లా నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, రోజు రోజు కు అధిక ధరలు పెంచుతూ సామాన్యులపై భారం మోపుతున్నారన్నారు. విద్యార్థులపై రోజురోజుకు దాడులు జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో విపరీతంగా భూ కబ్జాలు, అక్రమ ఇసుక రవాణాలు జరుగుతున్న పట్టించుకునే వారే లేరన్నారు. వీటితోపాటు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై కూడా సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర, జాతీయ ప్రధాన కార్యదర్శి పిజే జెమ్స్, పొలిట్ బ్యూరో సభ్యుడు మనసయ్య హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బయల్దేరిన వారిలో ఏబిఎం జిల్లా అధ్యక్షులు రాజేష్, నాయకులు అనిల్, మల్లేష్, తిరుపతి, బహదూర్ షావ్ ఉన్నారు.

ఓరియంట్ కంపెనీ మైన్స్ బహుమతులు



నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ మైన్సుకు పలు విభాగాల్లో బహుమతులు వచ్చాయి. ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ రాష్ట్ర స్థాయి మైన్స్ ఎన్విరాల్మెంట్ అండ్ మినిరల్ కన్సర్వేషన్ కౌన్సిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించి వారోత్సవాల్లో పలు విభాగాల్లో దేవాపూర్ ఓరియంట్ కంపెనీ మైన్స్ పలు అవార్డులను సొంతం చేసుకుంది. ఓవరల్ పర్ఫామెన్స్‌లో, మినరల్ కన్సర్వేషన్‌లో, వేస్ట్ మేనేజ్మెంట్లో, మినరల్ బెనిఫిషియన్‌లో మొదటి బహుమతి, రిక్లమేషన్ రిహబిలిటేషన్‌లో రెండో బహుమతి, సస్టేయినబుల్ మేనేజ్మెంట్‌లో మూడో బహుమతి సాధించారు. సీసీఓఎం, ఐబీఎం పీఎస్ శర్మ, ఆర్సీఓఎం, ఐబీఎం శైలేంద్ర కుమార్ చేతుల మీదుగా బహుమతుల అందించగా దేవాపూర్ ఓరియంట్ మైన్స్ అధికారులు స్వీకరించారు.

డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని కిడ్నీ వ్యాధిగ్రస్తుల కొరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, గతంలో కొవిడ్ పరీక్షల కోసం ఉపయోగించిన ల్యాబ్‌లో డయాలసిస్ కేంద్ర ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహభావంతో మెలగాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఎంపీపీ మల్లికార్జున్ పాల్గొన్నారు.

కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థిని

నవతెలంగాణ-కౌటాల

జిల్లాస్థాయి కుంగ్‌ఫూ, కరాటేలో కౌటాల మండలకేంద్రానికి చెందిన సత్తు యశస్విని సోమవారం జిల్లాస్థాయిలో చాంపియన్‌లో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించింది. విద్యార్థిని అక్కడున్న సిబ్బంది అభినందించారు. విద్యార్థిని తల్లిదండ్రులు సత్తు ఉమాపతి-సుమలతలు సంతోషం వ్యక్తం చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా రవాణా అధికారిని గంధం లక్ష్మీ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడి ముందుకు సాగాలని పేర్కొన్నారు. అనంతరం డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు వివిధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో డిఎం శ్రీధర్, రవాణా శాఖ కార్యాలయ ఏఓ అరుణబాయ్, అసిస్టెంట్ మేనేజర్ విశ్వనాథ్, ఎంఎఫ్ మధుసూదన్, సూపరింటెండెంట్ ప్రసన్నకుమార్, వేణు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన శిక్షణ కలెక్టర్లు

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్



మండలంలోని నిర్వచించల్ అనుబంధ గ్రామం చామనపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని శిక్షణ కలెక్టర్లు ముస్కాన్ జైన్, కితి, ఛాయాసింగ్, శిఖరాయ్, రూపాలీ దశరథ్ కర్నే, అంజలి మౌర్యలు సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు ఎలాంటి పోషక ఆహారాలు ఇస్తున్నారని తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నుండి ప్రభుత్వం ద్వారా చేకూరుతున్న ఆహార పదార్థాలను వారు పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, పిల్ల తల్లులు, గర్భిణీ స్త్రీలతో వారు మమేకమై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన వారిలో శిక్షణ కలెక్టర్లతో పాటు ఎంపీడీఓ మల్లేశం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, ఎంపీఓ చంద్రశేఖర్, ఏపీఎం సునందలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

పట్టణ ప్రజలకు వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించి, పనుల పురోగతిపై ఆరా తీశారు. ముందుగా నిర్మాణంలో ఉన్న పురపాలక కార్యాలయ భవనాన్ని పరిశీలించి, పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. వినాయక్ చౌక్‌లో జరుగుతున్న పైప్ మరమ్మతు పనులను పరిశీలించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం తలెత్తకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. అనంతరం ఫిల్టర్ బెడ్‌లో జరుగుతున్న వివిధ పనులను పరిశీలించారు. వేసవి కాలంలో ప్రజల తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట కౌన్సిలర్ ధమ్మపాల్, భూమన్న, ప్రశాంత్ ఉన్నారు.

బోరిగామ్‌లో ఘనంగా మహిళ దినోత్సవం



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని బోరిగాం గ్రామంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కట్ల లక్ష్మి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి కావడానికి అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ మహిళలకు ప్రోత్సహించడం లేదని అన్నారు. మహిళలపై వివక్షత, పని స్థలాల్లో వేధింపులు అనేకంగా జరుగుతున్నాయని, వాటిని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలు పెంచి కానుకలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ రాష్ట్ర కార్యదర్శి కే.రాజన్న, భూమేశ్వర్, లక్ష్మి, మంజుల పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి పట్టణంలోని ఓ ఫంక్షన్ జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, డీఎస్పీ ఉమేందర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ ముఖ్యఅథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆయా పాటలకు నృత్యాలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలు ప్రదర్శనలను సెల్ ఫోన్లలో చిత్రికరించారు. వెనకబడిన జిల్లాగా పేరొందిన ఆదిలాబాద్‌లో కార్పొరేట్ స్థాయిలో బోధనలు అందించేలా పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి అన్నారు. విద్యతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని, తల్లిదండ్రులు వారి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సాయిని రవికుమార్, గిరిజన క్రీడాలాభివృద్ధి అధికారి పార్థసారథి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కాలినడకన మిద్దెచింత గ్రామానికి వెళ్లిన వైద్యసిబ్బంది



నవతెలంగాణ-కడెం

మండలంలోని ఉడుంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల మిద్దెచింత గ్రామంలో సోమవారం దస్తురాబాద్ పీహెచ్‌సీ డాక్టర్ శ్రీమంత్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరంలో గ్రామస్తులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. కాగా మండలంలోని ఉడుంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల మారుమూల అటవీ గ్రామమైన మిద్దె చింత గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వైద్యులు వైద్య సిబ్బంది ఉడుంపూర్ గ్రామంలో నుండి ఆటవీ ప్రాంతం గుండా కాలినడకన గ్రామానికి వెళ్లి అక్కడ కంటి వెలుగు శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి చైతన్య, డీఏ ఆపరేటర్ శ్రావణ్, హెల్త్ అసిస్టెంట్ మల్లేష్, స్థానిక ఏఎన్ఎం గంగామణి, రత్నమాల, అప్తలాజిస్ట్ రోషిని, ఎంఎల్‌హెచ్‌పీఏ జాస్, ఆశా వర్కర్ లలిత, వీఆర్ఏ రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

హోమ్ మంత్రిని కలిసిన మైనారిటీ కమిషన్ సభ్యులు

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఇటీవల తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులుగా నియమితులైన జిల్లా నాయకులు అత్తరుల్లా సోమవారం హోమ్ మంత్రి మహమూద్ అలీని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగురామన్నతో కలిసి హోమ్ మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందించారు. మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే జోగురామన్నలు నూతనంగా నియమితులైన రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిఖ్ అన్సారితో పాటు మహ్మద్ అత్తరుల్లాను శాలువా, పుష్పగుచ్ఛలతో సత్కరించి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా నూతన కమిషన్ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి అశ్రాఫ్ అలీ పాల్గొన్నారు.

అర్జీలపై నిర్లక్ష్యం చేయొద్దు



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజనులు సమస్యల పరిష్కారానికి ఐటీడీఏకి వచ్చి అందించే అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని ఐటీడీఏ ఏపీఓ జనరల్ భీంరావు అన్నారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో గిరి ధర్బార్ నిర్వహించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను అధికారులకు అందజేశారు. ఆదిలాబాద్ మండలం తిప్పా గ్రామానికి చెందిన ఆడ మోహపత్ రావు కిరాణ షాప్ కాలిపోయినందున తనకు ఆర్థిక సహాయం మంజూరు చేయాలనీ కోరారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం సింగల్ గూడ గ్రామానికి చెందిన నాగవత్ తనకు సీఎం గిరివికాసం పథకం కింద బోర్ బావి, విద్యుత్ మోటారు మంజూరు చేయాలన్నారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన పలువురు చేపలు పట్టుకోవడానికి ఐటీడీఏ ద్వారా శిక్షణ ఇప్పించాలని కోరారు. రైతుబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలంటూ దరఖాస్తులు అందజేశారు. పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ దర్బార్‌లో ఈఈ రాథోడ్ భీంరావు, పీవీటీజీ ఏపీఓ ఆత్రం భాస్కర్, ఏ రాంబాబు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, జెడీఎం నాగభూషణ్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్న మోడీ ప్రభుత్వం

- ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్‌లకు కొమ్ము కాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపాల్సిన అవసరముందని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు అన్నారు. సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరచి, కార్మికులకు, రైతులకు వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం చేస్తోందన్నారు. పేదలందరి బ్యాంక్ అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పినటువంటి మోడీ, అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు ముగుస్తున్న ఒక్క రూపాయి కూడా ఏ ఒక్కరి అకౌంట్‌లో వేయలేదని అన్నారు. కానీ బడా పెట్టుబడిదారులకు రూ.17 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందన్నారు. ఢిల్లీలో రైతులు ఆందోళన చేస్తే గత్యంతరం లేని పరిస్థితిలో క్షమాపణ చెప్పిన మోడీ, రైతులకు ఇచ్చిన హామీలను మరిచిపోయి నేటికీ గిట్టుబాటు ధరల చట్టం తీసుకురాలేదన్నారు. ఎనిమిది గంటలు పని చేసే కార్మికులు ఈరోజు 12 గంటల పని చేయిస్తున్నారని అన్నారు. త్వరలో ఏ పని గంటల చట్టం చేయనుందన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులకు కనీసం రూ. 26 వేల వేతనం ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ కూలీలకు రోజుకు రూ. 600 కూలీ, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని అన్నారు. అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి కార్మిక, కర్షకులు ఐక్యంగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఏప్రిల్ 5న నిర్వహించబోతున్నామని అన్నారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, అధ్యక్షులు డాకూర్ తిరుపతి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, ఇప్ప లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగెల్లి నర్సయ్య, ఆకొండపేట గ్రామ సర్పంచ్, వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు దుర్గం పోశలింగం, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు లలిత, కోశాధికారి గంగామణి, జిల్లా సహాయ కార్యదర్శి తిమ్మాపురం ముత్తన్న పాల్గొన్నారు.

ఆదివాసీ గూడాల్లో దురాడీ(హోలి) పండగ

నేడు హోళి సంబురాలు

నవతెలంగాణ-ఉట్నూర్

అడవులే ఆయువు పట్టుగా జీవించే అడవి బిడ్డలు దురాడీ (కాముడి దహనం) వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కాపాడుకుంటూ వస్తున్నారు. ఈ సాంప్రదాయాల ప్రకారం ఈ వేడుకలను రెండు రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకుంటున్నారు. కాముని పౌర్ణమిని పురస్కరించుకొని కొద్ది రోజులుగా గిరిజన గూడాల్లో నిర్వహిస్తున్న కోలాటాలు కామదహనంతో ముగిస్తాయి. గూడాల్లో పౌర్ణమి రోజున దురాడి (కాముడి దహనం) ఉత్సవం ఘనంగా నిర్వహించారు. కాముడు దహనమైన బుడిదతో హోలీ వేడుకలు నిర్వహించుకోవడం అడవి బిడ్డల ఆనవాయితీగా వస్తోంది. దురాడీ ఉత్సవం రోజు ఆదివాసీ పెద్దలు గూడెంలో గడగడపకు వెళ్లి ఒక్కో కుడుకను జమ చేస్తారు. వలస వెళ్లిన వారు కూడా ఈ పండుగకు తప్పకుండ వచ్చి గూడెంలో చేరుకుని కుడుకను అందిస్తారు. కాముడి దహనం రోజు పటేల్, ఇతర గూడెం పెద్దలు ఉపవాస దీక్షలతో సమీప అడవికి వెళ్లి వెదురు బొంగులు తెస్తారు. రెండు వెదురు బొంగులను పక్కన పెట్టి మిగితా వాటితో చిక్కం కట్టారు. వీటిలో ఒకటి మతారి (భార్య)గా, రెండవది మాత్ర(భర్త)గా వ్యవహరిస్తారు. ఈ పుల్లారాలకు గ్రామ పటేల్ ఇంటిలో కుడకలు, గారెలు, వంకాయలు, ఉల్లిగడ్డలు, మోదుగు పూలతో



గ్రామ పటేల్‌కు కుడుకను అందిస్తున్న ఎంపీపీ పంద్రా జైవంత్ రావు

పుల్లారాలను తయారు చేసుకొని సాయంత్రం ఇండ్లలో నుండి ఆదివాసీలు గ్రామ పటేల్ ఇంటికి చేరుకున్నారు. కుడుకలు, మొదుగ పువ్వులు, పుల్లారాలను, చక్కెర పొంగలిను, చొప్పగడ్డి, తరదిర పూజ సామగ్రితో గ్రామ పటేల్ ఇంటి నుండి వాయిద్యాలతో గూడెం పొలిమేరలకు చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అగ్గి మంట ఏర్పాటు చేసి రెండు వైపులా వెదురు బొంగులు పెట్టి పుల్లారా దండలను వాటికి కట్టి అగ్గికి చూపిస్తూ కోళలను దహనం చేసి పూజలు నిర్వహించారు. మంటలకు వెదురు బొంగులు వంగి బొంగులకు కట్టిన పుల్లారాలు కింది పడేటప్పుడు గొంగలితో ఓడిసి పట్టుకున్నారు. ఈ సమయంలో నత్యం చేస్తూ మంటలపై దాటుతూ సంబరాలు నిర్వహించారు. చిన్నపిల్లలు చక్కర పేర్లు వేసుకోని సందడి సందడిగా నెలకొంది. కొన్ని చోట్ల ఇప్ప చెట్టు ఆకులు రాలగొడుతారని ఆదివాసీ పెద్దలు చేబుతున్నారు. ఇలా చేస్తే వచ్చే వేసవిలో ఇప్పపువ్వు బాగా కాస్తుందని వారి నమ్మకం. అనంతరం పుల్లారా నుండి సేకరించిన వస్తువులను నైవేద్యంగా వండి గుడెంలో ఇంటింటా పంచారు. రాత్రి పటేల్ ఇంటి నుండి ప్రత్యేక నైవేద్యంతో కామదహనం చోటుకు వెళ్లి ఆటపాటలు, పూజలతో రాత్రంతా జాగరణ చేశారు. మరుసటి ఉదయం కాముడి దహన బూడిద వ్యవసాయ భూముల్లో చల్లి పనులు ప్రారంభించి, హోలీ పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివాసులు నిర్వహించుకునే దురాడీ ఉత్సవాల్లో మహిళలకు ప్రవేశం ఉండదు.

కాని ఉత్సవం జరుగుతున్నప్పుడు కొద్ది దూరం నుండి అంబలిని నైవేద్యంగా సమర్పించి ఇళ్లకు వెళ్తారు. ఎట్టి పరిస్థితుల్లో దురాడీ ఉత్సవాలు జరుగుతున్న చోటికి రారు.

కవి సంతోష్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

ప్రభుత్వ ఉపాధ్యాయుడు, వాసవి క్లబ్ మాజీ జోన్ చైర్మెన్, కవి, రచయిత అయిన క్యాస సంతోష్ కుమార్‌ను స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ చేసిన సేవలను, సాధించిన రికార్డులను సంఘ సభ్యులు స్మరించుకున్నారు. ఇటీవల సేవా సాహితీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన సంతోష్‌ను ఆలయ కమిటీతో పాటు సంఘ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహాజన్ జితేందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి రాజేష్, కోశాధికారి అవ్వ బుచ్చన్న, గౌరవాధ్యక్షులు మహాజన్ జలంధర్ గుప్తా, నిర్మల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బండారి విశ్వనాథం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గన్నారం రాజేందర్, వేణుగోపాల్, అశోక్, సతీష్‌లతో పాటు వాసవి వనిత క్లబ్ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

శనగ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-గుడిహత్నూర్

శనగ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఎఓ దామా రేవతి రైతులకు సూచించారు. ఇచ్చోడ మార్కెట్ యార్డులో ఈనెల 9నుంచి గ్రామాల వారిగా శనగలు కోనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.5335 కంటే మార్కెట్‌లో ధర తక్కువగా ఉందన్నారు. రైతులు తమ వెంట ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టా పాస్ బుక్ తీసుకురావాలని అన్నారు.

వృద్ధాశ్రమానికి గ్రీన్ మ్యాట్ అందజేత

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని సాగర్ కాలనీలోని వృద్ధాశ్రమంలో సైనిక్ అచివర్స్ కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులకు భోజన, కార్యక్రమంతో పాటు గ్రీన్ మ్యాట్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులకు బయట వరండాలో కూర్చోడానికి, ఎండ వేడి తగలకుండా గ్రీన్ మ్యాట్ అందజేశామన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జావ అరుణ్, నంద గోపాల్, కే.విశ్వనాథ్, దొనగరి సాయికుమార్, కే. నరేష్, సుధాకర్, ఎడిపెల్లి మనీష్, రమేష్, వృద్ధాశ్రమం సూపర్‌వైజర్ రాము, ఏఎన్ఎం అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు హక్కులను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఉట్నూర్

మహిళలు హక్కులను, చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జీ దుర్గారాణి అన్నారు. సోమవారం స్థానిక కోర్టు ఆవరణలో ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జీ దుర్గారాణి, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి హజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ మహిళలకు అన్నింటిలో హక్కులు, చట్టాలు ఉన్నాయని అన్నారు. మహిళలకు అనుకూలమైన చట్టాలు అన్ని మతాల్లో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు, యువతులు, బాలికలు చైతన్య వంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులు, చట్టాలు సద్వినియోగం చేసుకోవాలని, పోలీస్ స్టేషన్‌కి వెళ్లలేని పరిస్థితుల్లో మండల న్యాయసేవ సంస్థను ఆశ్రయించాలని అన్నారు. తద్వారా వారికి ఉచిత న్యాయం అందిస్తామని అన్నారు. బాల్య వివాహాలు, గృహహింస, వరకట్నం, శారీరకంగా, మానసికంగా వేధింపులు, ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ బార్ అసోషియేషన్ సభ్యులు, ఐసీడీఎస్ సిబ్బంది ఉన్నారు.

విజయ డెయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తలమడుగు

విజయ డెయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి తన 69వ పుట్టినరోజు వేడుకలను రుయ్యాడిలోని తన నివాసంలో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. జన్మదినం సందర్భంగా గ్రామసర్పంచ్ పోతారెడ్డి గాజుల సాంబశివు మాట్లాడుతూ భూమారెడ్డికి గ్రామంలో పుట్టినప్పటికీ సర్పంచ్ పదవీ నుంచి డీసీసీబీ చైర్మెన్‌తో పాటు రాష్ట్ర విజయ డెయిరీ చైర్మెన్ వరకు పదవులను అలంకరించారని అన్నారు. విజయ డెయిరీ అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చారని అన్నారు. పేద ప్రజలకు రాజకీయంగా ఆర్థికంగా ఎన్నో సేవలు చేసిన ఘనత భూమారెడ్డిదని అన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయురారోగ్యాలతో జీవిస్తూ మరిన్ని పదవులు అలంకరించి, ప్రజల సేవలు చేయాలని తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో సొసైటీ సీఈఓ శ్రీనివాస్, గ్రామస్తులు సుదర్శన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, అశోక్, కేదరేశ్వర్ రెడ్డి, భూమా రెడ్డి, గంగన్న, అయ్యన్న, గణపతి రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఉత్తం, గణపతి , ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

సమయ పాలన పాటించని డాక్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-కడెం

సమయ పాలన పాటించని డాక్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆస్పత్రిని అప్ గ్రేడ్ చేయాలని అన్నారు. విధులకు డుమ్మాలు కొడుతున్న డాక్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో30 పడకల ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో డాక్టర్లు, సిబ్బంది లేరని అన్నారు. ఆస్పత్రిని అప్ గ్రేడ్ చేయాలని అన్నారు. విధులకు ఎగనామం పెడుతున్న డాక్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మారుమూల గ్రామాలైన అల్లంపెల్లి, గంగాపూర్ చుట్టూ ప్రక్కల గ్రామాలు ఉన్నాయి. పేద, గిజన, ఆదివాసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు ఉన్నారు. వారికి సరైన వైద్యం అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. పేరుకే 30 పడకల ఆస్పత్రి ఉందని అన్నారు. దీనికి తగినంత సిబ్బంది లేకపోవడంతో ప్రయివేటు అస్పత్రికి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన పేదలకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ వైద్యం అందడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం లింగన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని కొత్త కాలనీలో అగ్నిప్రమాదం జరిగి నష్టపోయిన బాధితురాలికి సోమవారం ఎంపీపీ తుల శ్రీనివాస్ తన సొసైటీ తుల శ్రీనాథ్ వెల్పేర్ సొసైటీ ద్వారా రూ.10.వేల ఆర్థిక సాయాన్ని అందించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున తహసీల్దార్ ద్వారా రూ.8వేల నష్టపరిహారాన్ని అందించామని అన్నారు. అలాగే పేద కుటుంబానికి చెందిన ఇల్లు కాలిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున డబుల్ బెడ్ రూమ్ మరిన్ని సహాయ సహకారాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అతికొద్దీన్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కదం ప్రశాంత్, నాయకులు అల్లంకొండ ప్రశాంత్, ఎంపీటీసీ రజియా బేగం, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్ పాల్గొన్నారు.

అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని శారదానగర్ కాలనీకి చెందిన దత్తు(38) అప్పుల బాధ భరించలేక సోమవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్సై మహేష్ తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 6గంటలైన ఇంట్లో నుండి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యుల కిటికీలోంచి చూడగా ఫ్యానుకు ఉరేసుకొని ఉన్నట్లు గుర్తించారు. ప్రయివేటు అప్పులు ఎనిమిది లక్షల వరకు ఉన్నాయని, మృతునికి ఇద్దరు భార్యలు, ఐదుగురు పిల్లలు ఉన్నారని ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

నిర్మల్ నియోజకవర్గంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం సరికాదని డీసీసీబీ వైస్ చైర్మెన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ హత్‌సే హత్ జోడో యాత్ర పేరుతో మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండల కేంద్రంలో మంత్రి మీద విమర్శలు గుప్పించారు. దానికి బదులుగా సోమవారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండగలకు వచ్చి వెళ్లే అభ్యర్థి తమ నాయకుల గురించి విమర్శించడం విడ్డురమని పేర్కొన్నారు. ఏలేటి ఏ పార్టీలో ఉంటారో తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారని అన్నారు. ముందు పార్టీ మార్పు గురించి వివరించాలని డిమాండ్ చేశారు. మంత్రి పేరు మీద అక్రమ డి-1 పట్టాలు ఉన్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. మంత్రి పేరు చెబితే మాజీ ఎమ్మెల్యే గుండెల్లో రైళ్లు పరుగేడుతున్నాయని అన్నారు. సొంత పార్టీ ఆదినాయకునితో విబేధించి, పక్క జిల్లాల నాయకులతో కలిసి పేరులేని యాత్ర చేస్తున్న ఏలేటి తాను చేస్తున్న యాత్ర పేరేమిటో ప్రజలకు తెలియపర్చాలని ఎద్దేవా చేశారు. మంత్రి మీద ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, శాతం గంగారాం, జహీర్, బూసి ముత్యం, మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-గుడిహత్నూర్

మండల కేంద్రానికి చేందిన విలేకరి నాగుల సతీష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో బాధిత కుటుంబాన్ని సోమవారం ఎఐసీసీ సభ్యుడు డా.నరేష్ జాదవ్ పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట నియోజకవర్గ నాయకులు జాదవ్ వసంతరావు, ఇచ్చోడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ లాందాడే నాగనాథ్ అప్పా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్యాల కరుణాకర్, అశోక్ అన్నారు.

వేలాడుతున్న విద్యుత్‌ తీగలతో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-చింతలమానపల్లి



మండలంలోని పలు కాలనీల్లో ప్రమాద కరంగా వేలాడుతున్న విద్యుత్‌ తీగలతో సోమవారం పెను ప్రమాదం తప్పింది. జాడి బుదాజి పొలం నుంచి ట్రాక్టర్‌ ద్వారా వరిగడ్డిని ఇంటికి తీసుకెల్తున్న క్రమంలో టవర్‌ సర్కిల్‌ ఏరియాలో వేలాడుతున్న తీగల నుంచి తప్పినప్పటికీ డీటీఆర్‌ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మంటలు చెలరేగడంతో, వరిగడ్డి కాలిపోయింది. ట్రాక్టర్‌ ట్రాలీకు కొంతవరక నష్టమైనప్పటికీ, ఎటువంటి ప్రమాణనష్టం జరగలేదని అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా అధికారులు మండల కేంద్రంలోని విద్యుత్‌ తీగలను సరిచేయాలని పలువురు కోరుతున్నారు.

అనుదినం జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంచిర్యాల

కుమురం భీం-ఆసిఫాబాద్

మంగళవారం 07 మార్చి 2023

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళా వికాసం

నవతెలంగాణ-తాండూర్



స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళ వికాసం, సంక్షేమం కోసం తోడ్పాటునందిస్తున్నట్లు ఐసీడీఎస్‌ తాండూర్‌ సెక్టార్‌ సూపర్‌వైజర్‌ స్వరూప రాణి తెలిపారు. సోమవారం చంద్రపెల్లి, కాసిపేట, రాంపూర్‌ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసీడీఎస్‌ ద్వారా బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ మహిళ వికాసానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని కోరారు. గ్రామాల్లో బాల్య వివాహాలు చేయటం నేరమన్నారు. మహిళల హక్కులు, చట్టాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారద విజయలక్ష్మి, స్వర్ణలత, రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-దండేపల్లి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌ రావు అన్నారు. సోమవారం మండలంలోని చింతపల్లిలో రూ.ఐదు లక్షలతో సీడీపీఓ, ఐకెపి భవన్‌, మండల కేంద్రంలో రూ.20 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో అంగన్వాడీ భవనం, ద్వారకలో రూ.25 లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం మరమ్మత్తుల కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని అన్నారు. గ్రామాల అభివృద్ధికి రూ.కోట్లాది వెచ్చించి గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నామని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టని సంక్షేమ పథకాలు తెలంగాణలోని అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్‌, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్‌ మోటపలుకుల గురువయ్య, గూడెం సహకార సంఘం చైర్మన్‌ బెడద సురేష్‌, నాయకులు బండారి మల్లేష్‌, గొట్ల భూమన్న పాల్గొన్నారు.

ఆల్‌ ఇన్‌ వన్‌ బుక్స్‌ పంపిణీ



నవతెలంగాణ-కాగజ్‌నగర్‌

ఎఐఎంఐఎం ఆధ్వర్యంలో సోమవారం పదో తరగతి చదువుతున్న మైనార్టీ విద్యార్థులకు ఆల్‌ ఇన్‌ వన్‌ బుక్స్‌ పంపిణీ చేశారు. ఆర్‌బి ఉర్దూ పాఠశాల, అన్వర్‌ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలల ఉర్దూ విద్యార్థులకు స్థానిక ఆర్‌బి ఉర్దూ పాఠశాలలో ఈ పుస్తకాలను పంపిణీ చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హైద్రాబాద్‌ ఎమ్మెల్సీ మిర్జా రియాజ్‌ ఉల్‌ హసన్‌ మాట్లాడుతూ పదో తరగతి చదివే మైనార్టీ విద్యార్థులకు ప్రతీ ఏటా ఈ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అబ్దుల్‌ ముబీన్‌, కార్యదర్శి జావీద్‌ మల్లాస్‌, సంయుక్త కార్యదర్శి ఎండి నియాజ్‌, నాయకులు అబిద్‌ ఖాద్రి, ఎండి నయీం పాల్గొన్నారు.

సరస్వతి శిశు మందిర్‌లో హోలీ వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్‌

జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌ ఉన్నత పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు సోమవారం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి నిర్వహించారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ హోలీ వేడుకలు సహజ రంగులతో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దరిపెల్లి కృష్ణమాచార్యులు, ఆచార్యులు శ్రీరామ్‌, సత్యనారాయణ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్‌

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో సిర్పూరు నియోజకవర్గంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్‌ కొత్తపల్లి శ్రీనివాస్‌ అన్నారు. సోమవారం స్థానిక పద్మశాలి భవన్‌లో బూత్‌ స్వశక్తికరణ అభియాన్‌ వర్క్‌షాప్‌ నిర్వహించారు. దీనికి నియోజకవర్గ నాయకులు డాక్టర్‌ పాల్వాయి హరీష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్‌ శ్రీనివాస్‌ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో ప్రజలకు వివరించి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, తాలూకా కన్వీనర్‌ వీరభద్రచారి, బోథ్‌ ప్రభారి కొంగ సత్యనారాయణ, నాయకులు అమిత్‌ బిశ్వాస్‌ పాల్గొన్నారు.

వడ్డేపల్లి చెరువు ఖబ్జా చేసిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని పొన్కల్‌ గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువు పూర్తిగా ఖబ్జాకు గురైందని, సీపీఐ మండలం కార్యదర్శి దాసరి తిరుపతి అన్నారు. సోమవారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో ఉన్న చెరువులు పూర్తిగా కబ్జాకు గురవుతున్నాయని అన్నారు. అన్ని చెరువులకు రెవెన్యూ అధికారులు కొలతలు నిర్వహించి, చుట్టూ కంచె ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

నిర్మాణ పనుల్లో జాప్యం సరికాదు

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ బాల్క సుమన్‌
- పలు అభివృద్ధిపనుల పరిశీలన



నవతెలంగాణ-జైపూర్‌

రాజీవ్‌రహదారిలో చేపట్టిన వంతెన నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని చెన్నూర్‌ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ బాల్క సుమన్‌ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి నది వంతెన-ఇందారం మధ్యన రాజీవ్‌ రహదారిలో కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. 2020లో ప్రారంభించిన వంతెన నిర్మాణం ఇప్పటి వరకు పూర్తి కాకపోవటంపై హెచ్‌ఆర్‌కే సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 15 లోపు నిర్మాణపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్వాహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ నెల 15న చెన్నూర్‌ పర్యటనకు వస్తున్న రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా వంతెన ప్రారంభించాలనే యోచనలో ఉన్నట్లు తెలిపారు. రాజీవ్‌రహదారిలో ఇందారం శివారుల్లో రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్‌ ఏరియా గ్రిల్స్‌ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా ఇందారం-రామారావుపేట్‌ మధ్య రూ.2.50 కోట్లతో నిర్మిస్తున్న చెరువు కరకట్ట, రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. మిగులు పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రామారావుపేట్‌ గ్రామ పంచాయతిని సంధర్శించిన విప్‌ సుమన్‌ స్థానికుల ద్వార సమస్యలు అడిగి తెల్సుకున్నారు. శ్రీరాంపూర్‌ ఓసీ బ్లాస్టింగ్‌లో గ్రామ పంచాయతి పరిధి అశోక్‌ నగర్‌లో నివాసాలు దెబ్బతింటున్నాయని స్థానికులు తెలిపారు. అదేవిధంగా శ్రీరాంపూర్‌ సింగరేణి ఏరియా నుండి ఇందారం చెరువులో వచ్చి చేరుతున్న కలుషిత నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలుపడంతో విప్‌ సుమన్‌ స్పందించారు. శ్రీరాంపూర్‌ ఏరియా జీఎం సంజీవ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి ఓపన్‌కాస్ట్‌ గనిలో శబ్దరహిత బ్లాస్టింగులు చేపట్టాలని, చెరువులోకి కలుషిత నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగరేణికి నోటీసులు ఇవ్వాలని ఇరిగేషన్‌ శాఖ అధికారులను ఆదేశించిన ఆయన కలుషితం కాకుండా చర్యలు చేపట్టకపోతే రూ. 20 కోట్లు అపరాద రుసుం చెల్లించాల్సివుంటుందని హెచ్చరించారు. గ్రామ పంచాయతి సర్పంచ్‌ నామాల సత్యవతి తిరుపతి, ఎంపీటీసీ పెద్దల బాపులతో కలిసి గ్రామ పంచాయతి పరిధి అభివృద్ధి పనులను అడిగి తెల్సుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్ష, కార్యదర్శులు బలమూరి అరవిందరావు, పాలమాకుల సురేందర్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మన్‌, జడ్పీటీసీ మేడి సునిత తిరుపతి, వైస్‌ ఎంపీపీ పెద్దపల్లి రమేశ్‌, మండల కోఆప్షన్‌ సభ్యులు జైనోద్దీన్‌, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గుండు తిరుపతి, ఇందారం సర్పంచ్‌ గడ్డం మంజుల ప్రసాద్‌, ఎంపీటీసీ అర్కె స్వర్ణ సంతోష్‌యాదవ్‌ పాల్గొన్నారు.

కోటపల్లి : చెన్నూర్‌ పట్టణంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ బాల్క సుమన్‌ సోమవారం రూ.ఆరు కోట్లతో చేపట్టిన మిని ట్యాంక్‌ బండ్‌ పనులను పరిశీలించారు. అంబేద్కర్‌ అర్బన్‌ ఏకో పార్క్‌ ను సందర్శించి పనులను పరిశీలించారు. ఈ నెల మార్చి 15వ తేదీన తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌ రావు పర్యటించనున్న నేపథ్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు నియోజక వర్గానికి చేసిందేమీ లేదని అన్నారు. ఎవరు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన చెన్నూర్‌ నియోజక వర్గ అభివృద్ధిని ఆపలేరని అన్నారు. పక్క రాష్ట్రాల్లో కూడా బీఆర్‌ఎస్‌ జండా ఎగరవేసి కేసీఆర్‌ను ప్రధాన మంత్రి చేయాలని అన్నారు.

నాసిరకం రోడ్డు పనులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మంచిర్యాల టౌన్‌



కొత్తగా నిర్మిస్తున్న బైపాస్‌ రోడ్డు పనులు నాసిరకంగా సాగుతున్నాయని సీపీఐ(ఎం) నాయకులు ఆరోపించారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బైపాస్‌ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి రాజేశ్వరి, గోమాస ప్రకాష్‌ మాట్లాడుతూ నూతనంగా నిర్మించే బైపాస్‌ రోడ్డు నిర్మాణంలో సదరు కాంట్రాక్టర్‌ నాణ్యత ప్రమాణాలు పాటించలేదని అన్నారు. కొద్దిరోజుల్లోనే ఏలాంటి వాహనాలు రోడ్డుపై వెళ్లకపోయినా రోడ్డు పగుళ్ళు తేలుతున్నాయని తెలిపారు. నిర్మాణ దశలో ఇలాగ ఉంటే రోడ్డుపై భారీ వాహనాలు వెళితే రోడ్డు పరిస్థితి భవిష్యత్తులో ఇలా ఉంటుందని ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్‌ ఇష్టరితినా పనులు చేపడుతున్నారని అన్నారు. ప్రజల, ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసే రోడ్డును నాణ్యతగా నిర్మాణం చేయాలని, ఎప్పటికప్పుడు సంబందించిన అధికారుల పర్యవేక్షణ చేయాలని లేకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్‌ కుమార్‌, సభ్యులు, అరిగేల మహేష్‌, కే.ప్రేమ్‌ కుమార్‌ పాల్గొన్నారు.

'ఖబ్జా భూమిని స్వాధీనం చేసుకుంటాం'



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని తపాలాపూర్‌ సింగరాయపేట ఊర చెరువును ఖబ్జా చేసిన, సికం భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని తహసీల్దార్‌ విద్యాల కిషన్‌ అన్నారు. సోమవారం ఖబ్జాయినా చెరువును జిల్లా డీఐఓ గంగాధర్‌తో కలిసి పరిశీలించారు. రెవెన్యూ అధికారులతో చెరువుకు హద్దులను నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు లో,147/11, 147/78, రెండు సర్వే నెంబర్లలో 7 ఎకరాల 20 గుంటల భూమిని తపాలాపూర్‌ గ్రామానికి చెందిన ఇద్దరు ప్రతినిధులు వారి కుమారుల పేరిట పట్టా చేసుకున్నారన్నారు. చెరువు మొత్తం 40 ఎకరాల 20 గుంటలుగా పట్టా ఉందన్నారు. అందులో 23 ఎకరాల 20 గుంటలు గతంలో భూములు లేని, నిరుపేదలకు పంచడం జరిగిందని తెలిపారు. వారందరిని పిలిపించి, ప్రస్తుతం వారు పట్టా దారులుగా ఉన్నారా మరేవారికి అయిన అమ్మారా అన్న పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామన్నారు. తెలంగాణ సీలింగ్‌ యాక్ట్‌ ప్రకారం అక్రమంగా భూములను పట్టాలు చేసుకున్నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో చెరువు శిఖం భూములు ఖబ్జాకు గురైతున్నవని దీనివల్ల స్థానికంగా చేపలు పట్టే గంగపుత్రులకు ఉపాధి లేకుండా పోతుందని గంగపుత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువును సందర్శించిన తహసీల్దార్‌కు వివరించారు. గంగపుత్ర సంఘం మండల అధ్యక్షుడు కల్లేడ నర్సయ్య, కార్యదర్శి శాఖపురం రాజన్న, ముఖ్య సలహాదారులు ఏరుగట్ల మల్లయ్య, కల్లేడ భూమయ్య, పళ్ళికొండ రాజన్న, కల్లేడ నరేష్‌, శాఖపురం ప్రసాద్‌, శాఖపురం రాజన్న పాల్గొన్నారు.

చెరువును పరిశీలించిన ఆర్డీఓ వేణు

సింగరాయపేట చెరువును మంచిర్యాల ఆర్డీఓ వేణు సోమవారం సాయంత్రం పరిశీలించారు. తహసీల్దార్‌ కిషన్‌తో కలిసి చెరువు హద్దులు పరిశీలించి తహసీల్దార్‌ వద్ద పూర్తి వివరాలను తీసుకున్నారు. పూర్తి విచారణ అనంతరం కలెక్టర్‌కు నివేదిక ఇస్తామన్నారు.

చెరువుపై గ్రామస్తుల ఆందోళన

సింగరాయపేట చెరువు పూర్తిగా మాదేనని ఆ గ్రామ గిరిజనులు దాదాపు 150 మంది చెరువుపైకి వచ్చి కబ్జా ఆయన స్థలంలో ఆందోళనకు దిగారు. ఆ చెరువు పూర్తిగా గిరిజనులమైన మాకే చెందుతుందని మా ఊరి సర్వేలోనే ఉందని ఆ గ్రామ పెద్ద ఆరేదుబ్బరాజం అన్నారు. ఈ చెరువుపై ఎవరికి హక్కు లేదన్నారు. చెరువును కబ్జా చేసిన వారిని శిక్షించాలని డిమాండ్‌ చేశారు. లేకుంటే గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మట్టి క్వారీలను సంధర్శించిన అధికారులు

- నవతెలంగాణ కథనానికి స్పందించిన అధికారులు
- తవ్వకాలు ఆపాలని ఆదేశించిన తహసీల్దార్‌ మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-జైపూర్‌

రామారావుపేట్‌ శివారులో ఏర్పాటు చేసిన మట్టి క్వారీలను ఇటు సింగరేణి అధికారులు, అటు రెవెన్యూ అధికారులు సోమవారం వేరు వేరుగా సంధర్శించారు. నవతెలంగాణలో 'తవ్వుకున్నోళ్లకు తవ్వుకున్నంత' శీర్శికన ప్రచురితమైన కథనానికి సంబందిత అధికారులు స్పందించారు. మితిమీరు తవ్వకాలు జరుపుతున్నట్లు గుర్తించిన అధికారులు మట్టి తవ్వకాలను ఆపివేయాలని ఆదేశించినట్లు తహసీల్దార్‌ మోహన్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా సంఘటనా స్థలంలో ఉన్న వాహణాలు, యంత్రాలు జేసీబీ, లారీలను తర్లించాలని ఆదేశించినట్లు తెలిపారు. గుట్టు చప్పుడు కాకుండా తవ్వకాలు జరిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారించారు. మట్టి తవ్వకాలు, తర్లింపుపై దృష్టి సారిస్తామని, జాతీయ రహదారి నిర్మాణం కోసం కాకుండా ఇతర ప్రాంతానికి మట్టిని తరలిస్తే ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శ్రీరాంపూర్‌ ఏరియా సింగరేణి జనరల్‌ మేనేజర్‌ సంజీవ రెడ్డితో పాటు ఇందారం-1 ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్‌ శ్రీనివాస్‌, ఏరియా అధికారులు క్వారీ సమీప సింగరేణి భూములను పరిశీలించారు. సింగరేణికి చెందిన భూముల్లోకి చొరబాట్లు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పట్టాదారులతో ఫైనల్‌ సెటిల్‌మెంట్‌ కాకపోయినప్పటికీ ఎప్పటికైనా సింగరేణి సంస్థ సేకరించాల్సిన భూములు కావడంతో మట్టి క్వారీలు ఏర్పాటు చేయడంపై అధికారులు సమాలోచన చేస్తున్నట్లు సమాచారం. పెండింగ్‌లో ఉన్న భూసేకరణకు సంబంధించిన సమస్యల పట్ల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్‌ శ్రీధర్‌ ఏరియా జనరల్‌ మేనేజర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుండగా సేకరించాల్సిన భూముల్లో మట్టి క్వారీలు ఏర్పాటు చేయడం పట్ల సంస్థ పరమైన చర్యలు చేపట్టాలనే ఆలోచనకు వచ్చినట్లు తెలుస్తోంది. భూ సేకరణకు సంబంధించి రెవెన్యూ శాఖ ద్వార నోటీసులు ఇప్పించాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం.



డయాలసిస్‌ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

- డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్‌



నవతెలంగాణ-ఆసిఫాబాద్‌

జిల్లాలో మంజూరైన డయాలసిస్‌ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్‌ డిమాండ్‌ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 400 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారన్నారు. జిల్లాలో డయాలసిస్‌ సంబంధించినటువంటి పరికరాలు వచ్చినప్పటికీ వాటిని ఏర్పాటు చేసి ఉపయోగించడంలో వైద్యాధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ఉన్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వైద్యం అందించాలంటే జిల్లాలో డయాలసిస్‌ కేంద్రాలు అవసరం అని చాలామంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు మంచిర్యాల, కరీంనగర్‌, వరంగల్‌, హైదరాబాదు వెళ్లి అధిక డబ్బులు పెట్టి వైద్యం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డయాలసిస్‌ కేంద్రాన్ని ఏర్పాటుచేసి కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆదుకోవాలని, లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు బొర్కుటె శ్యాం రావ్‌, జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు సతీష్‌, దుర్గం పవన్‌ కోరెంగ మాలశ్రీ, జిల్లా సభ్యులు తాళ్లపల్లి రాజేష్‌, వడ్లూరు శ్రీకాంత్‌ పాల్గొన్నారు.

వీధి కుక్కల నుండి రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్‌

కాగజ్‌నగర్‌ పట్టణంలోని వివిధ వార్డులలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని, వాటి నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని తెలంగాణ ఆల్‌ సీనియర్‌ సిటిజన్స్‌ అసోషియేషన్‌ నాయకులు సోమవారం మున్సిపల్‌ కమిషనర్‌ అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. పలు ప్రాంతాలలో వీధి కుక్కలు రోడ్డుపై వెళుతున్న వారిని గాయపరుస్తున్నాయని, దీనితో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోషియేషన్‌ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి నారాయణ, సభ్యులు ఎల్లాగౌడ్‌, దేవయ్య, రమణయ్య, వాహబ్‌, నాయకులు శరత్‌ ముదిరాజ్‌ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరిత్య నేరం



నవతెలంగాణ-బెజ్జూర్‌

బాల్య వివాహాలు చేస్తే కేసులు తప్పవని బాలల సంరక్షణ విభాగం జిల్లా అధికారి మహేష్‌ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 9వ తరగతి విద్యార్థికి బాల్య వివాహం చేస్తున్నారని సమాచారం అందడంతో ఆమెతో మాట్లాడారు. ఆ విద్యార్థినిని ఆసిఫాబాద్‌ సఖీ కేంద్రానికి తరలిస్తున్నారని ఆయన తెలిపారు. 18 ఏడ్లు పూర్తయిన అమ్మాయిలకే వివాహాలు చేయాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహాలతో పిల్లల ఆరోగ్యానికి హాని జరుగుతుందని, దీనిని గుర్తించాలని సూచించారు. బాల్య వివాహం చేస్తే ఇరువర్గాల తల్లిదండ్రులపై పూజారిపై, టెంట్‌హౌజ్‌ యజమానిపై, పెళ్లి పత్రికలు ముద్రించిన ప్రింటర్‌పై కేసులు నమోదుచేస్తామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట కౌన్సిలర్‌లు చంద్రశేఖర్‌, జాన్సీరాణి, కస్తూర్బా ప్రత్యేక అధికారి అరుణ ఉన్నారు.

విద్యార్థికి కౌన్సిలింగ్‌

మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయంలో సోమవారం జిల్లా అధికారులు విద్యార్థికి కౌన్సిలింగ్‌ నిర్వహించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఇంటర్‌ మీడియట్‌ రెండో సంవత్సరం చదువుతున్న చింతలమానెపెల్లి గ్రామానికి చెందిన విద్యార్థికి ఈ నెల 9వ తేదీన వివాహం తల్లిదండ్రులు నిశ్చయించగా జిల్లా అధికారులకు బెజ్జూర్‌ కస్తూర్బాగాంధీ ప్రత్యేక అధికారి అరుణ సమాచారం అందించారు. దీంతో జిల్లా జెండర్‌ అండ్‌ ఈక్విటీ కోఆర్డినేటర్‌ స్వర్ణ, క్వాలిటీ కోఆర్డినేటర్‌ సత్యనారాయణ, జిల్లా ప్లానింగ్‌ కోఆర్డినేటర్‌ సుభాష్‌ రాథోడ్‌, అసిస్టెంట్‌ స్టాటికల్‌ కోఆర్డినేటర్‌ అబిద్‌ అలీ సందర్శించారు. అనంతరం ఇంటర్‌ విద్యార్థికి కౌన్సిలింగ్‌ నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, నష్టాలపై వివరించారు. విద్యార్థి తల్లిదండ్రులకు సైతం కౌన్సిలింగ్‌ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వ్యర్థాలతో మానవాళి మనుగడకు ముప్పు

నవతెలంగాణ-కాగజ్‌నగర్‌



రోజు రోజుకు పెరుగుతున్న ప్లాస్టిక్‌, ఇతర వ్యర్థాల కారణంగా భవిష్యత్తులో మానవాళి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని సెంటర్‌ ఫర్‌ ఎన్విరాన్‌మెంట్‌ ఎడ్యుకేషన్‌ సంస్థ ప్రాజెక్టు మేనేజర్‌ విద్యాభూషణ్‌ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాభూషణ్‌ మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలను నియంత్రించడంతో పాటు వాటిని తిరిగి ఉపయోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్‌ డీ.లక్ష్మీనరసింహం మాట్లాడుతూ తమ కళాశాలలో పర్యావరణ అనుకూల పరిస్థితులను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ విద్యాకేంద్ర ప్రతినిధులు దీపక్‌, విశాల్‌, కళాశాల వైస్‌ ప్రిన్సిపల్‌ డాక్టర్‌ సిహెచ్‌ రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 07 మార్చి 2023

ఆర్టీసీ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

నవతెలంగాణ-ఉట్నూర్



అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఆర్టీసీ బస్ డిపోలో వేడుకలు నిర్వహించారు. డిపోలో ఉత్తమ మహిళ కండక్టర్లు ఉశతాయి, అనసూయలతో పాటుగా ప్రతి రోజు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళ ఉద్యోగులు ఛాయా, హరిప్రియ, వాణి, సురేఖ, లక్ష్మీలను ఆర్టీసీ అధికారులు సన్మానించారు. వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వాలు సైతం మహిళలకు అన్నింటిలో రిజర్వేషన్లు కల్పించిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఏడీసీ రామకృష్ణ, విజిలెన్స్ అధికారి ఎండీ పర్వేజ్, సిబ్బంది మూర్తి, అరవింద్, రవి, మనోహర్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆదివాసీ నాయకులు

నవతెలంగాణ-బోథ్



మండలంలోని పార్డి(బి) రాయి సెంటర్ గ్రామ పెద్దలు సోమవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును ఆదిలాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే మహదుగూడ గిరిజన గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, అలాగే రాయిసెంటర్‌లో అదనపు గదులు మంజూరు చేయాలని విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే పలు పనులకు నిధులు మంజూరు చేసి నిర్మించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సార్‌మేడి లక్ష్మణ్, ఐటీడీఏ సభ్యుడు మెస్రం భూమన్న, గ్రామ ప్రజలు ఆత్రం గంగాధర్, దేవరావ్, నైతం భీంరావు, పురుషోత్తం, భగవాన్, కొడప మానుకు, నాగేశ్వర్ పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ప్రజావాణిలో వచ్చిన అర్జీలపై అధికారులు నిబంధనల మేరకు సత్వర చర్యలు తీసుకొని నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలకు సంబంధించిన అర్జీలు స్వీకరించారు. ఫించన్ల మంజూరు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూం, దళితబస్తీ, దళితబంధు, దళిత బస్తీ లబ్దిదారులకు విద్యుత్ మోటర్ల మంజూరు, భూసమస్యలు, తదితర అంశాలకు సంబంధించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫించన్ల మంజూరుకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల మంజూరుకు ఆయా తహసీల్దార్లకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ, విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు. దళితబస్తీ పథకం కింద అర్హులైన లబ్దిదారులకు మూడెకరాల భూమి పంపిణీకి ప్రతిపాదించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి సూచించారు. అదేవిధంగా దళితబస్తీ కింద లబ్దిదారులకు పంపిణీ చేసిన భూముల సాగుకు విద్యుత్ మోటర్ల మంజూరుకు ప్రభుత్వ నిబంధల ప్రకారం ప్రతిపాదించాలని సూచించారు. పట్టా భూములకు సంబంధించిన కుటుంబ తగాదాలను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని అర్జీదారులకు తెలిపారు. రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని అన్నారు. కొన్ని ప్రాంతాలలో మురికి కాలువల నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉన్నందున అట్టి వాటిని పరిశీలించి తదుపరి చర్యలకై సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఆర్మీలో పనిచేస్తూ మరణించిన కేంద్రే సంజీవ్ భార్య శీతల్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సాగు భూమి, ఉద్యోగం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న అర్జీలపై శాఖలను కలెక్టర్ సమీక్షిస్తూ, గత వారంలో పెండింగ్‌లో ఉన్న వాటిని 20 శాతం అర్జీలపై మాత్రమే ఆయా శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే వారం నాటికి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల నుండి యాభై శాతం అర్జీలపై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత వారం వరకు 1726 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, ఈ వారం ప్రారంభం నాటికి 1385 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు శాఖల సమన్వయంతో పనులు చేపట్టాలని అన్నారు. ఈ నెల 8న స్థానిక జనార్దన్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు ఉదయం 9 గంటలకు స్థానిక హమాలివాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళల అనారోగ్యానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగినులు, స్వయం సహాయక బందాల సభ్యులు పాల్గొనే విధంగా ఆయా శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, జిల్లా అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. మహిళా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మెన్, ఇతర ప్రజా ప్రతినిధులను ఇట్టి కార్యక్రమాలకు ఆహ్వానించాలని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా సంఘాలు, మల్టీ పర్పస్ వర్కర్లు, దళిత బస్తి, దళితబంధు లబ్దిదారులు, వివిధ శాఖల్లో ప్రతిభ కనబరుస్తున్న ఉద్యోగినులను, ఉత్తమ మహిళా సర్పంచ్‌లను ఈ సందర్భంగా సన్మానించాలని సూచించారు. ఆయా శాఖాధికారులు ఈ రోజు సాయంత్రంలోగా జాబితాలను సమర్పించాలని అన్నారు. రూ.4.7 కోట్లకు సంబంధించిన వడ్డీ లేని రుణాల చెక్కులను ఈ సందర్భంగా ఆయా సంఘాలకు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 58 ప్రకారం మహిళలకు పట్టాల పంపిణీ ఉత్తర్వులను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో శిక్షణ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, జెడ్పీ సీఈఓ గణపతి, డీఆర్డిఓ కిషన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్ డిఫెన్స్ అకాడమీ ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

దేశ సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న యువకులకు ఆర్మీలో ఉద్యోగం సాధించేలా జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ డిఫెన్స్ అకాడమీని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గతంలో బ్రిలియంట్ పాఠశాల కొనసాగిన భవనంలో ఏర్పాటు చేసిన ఆదిలాబాద్ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులు, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువకులు ఆర్మీలో చేరేందుకు పెద్ద పట్టణాలకు వెళ్లి శిక్షణ పొందాలంటే ఆర్థిక స్తోమత లేని వారి కోసం ఆదిలాబాద్‌లోనే డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తమ అకాడమీ ద్వారా శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు ఎడ్యుకేషన్, ఫిజికల్, మెడికల్ టెస్ట్‌ల్లో మంచి ప్రతిభను కనబర్చి ఉద్యోగం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ఓంప్రకాష్‌రెడ్డి, జైసింగ్, సూర్యకాంత్, లెక్చరర్ శైలేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-బోథ్

అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక కొత్త కాలనీలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బాధితులకు పరామర్శించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌తో పాటు తక్షణమే సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే తన వంతు వంట సామాగ్రి కొరకు సహకారాలు అందిస్తానని అన్నారు. మండల కేంద్రంలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ కేంద్రమైన బోథ్ మండల కేంద్రంలోని ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భారే భోజన్న, మండల కన్వీనర్ సుభాష్, సూర్య, నాయకులు జక్కుల వెంకటేష్, శ్రీకాంత్, రవీందర్ పాల్గొన్నారు.

ఆడబిడ్డగా ఉండి కవిత లిక్కర్ స్కాం చేయడం సరికాదు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ సంస్కృతిని చాటిన కవిత లిక్కర్ స్కాంలో ఉన్న విషయం భారత జాగృతి నాయకులకు తెలియదా అని బీజేపీ మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు ధోని జ్యోతి ప్రశ్నించారు. భారత జాగృతి నాయకుల వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం వినాయక్‌చౌక్ కవిత దిష్టిబొమ్మ దహనం చేసేందుకు, యత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, మహిళ నాయకురాల మధ్య తోపులాట జరిగింది. అనంతరం ఫ్లెక్సీని పోలీసులు లాక్కున్నారు. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిని నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తెలంగాణ సంస్కృతి ఎంతో గొప్పదని, మహిళగా ఉండి లిక్కర్ స్కాంకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. ఆడ బిడ్డగా ఉండి కవిత లిక్కర్ స్కాం చేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పారని అన్నారు. కానీ జాగృతి నాయకులు బండి సంజయ్ ఫ్లెక్సీని దహనం చేసి నిరసన తెలపడం హేయమైన చర్య అన్నారు.

తెలంగాణ మహిళ యూనివర్సిటీ వీసీని కలిసిన ఆర్జీయూకేటీ వీసీ

నవతెలంగాణ-బాసర

తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయ వీసీ విజ్జులతను సోమవారం హైదరాబాద్‌లో ఆర్జీయూకేటీ వీసీ వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ వెంకటరమణ మాట్లాడుతూ మహిళలకు ఉన్నత విద్య అవకాశాలు మెరుగైన విద్యను అందించడానికి తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఒక ప్రధానమైన పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆర్జీయూకేటీ విద్యార్థులు ఉన్నత విద్య అవకాశాలు అందించే అనేక విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అందులో తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం చేరడం మంచి శుభపరిణామమని తెలిపారు. మహిళా విశ్వవిద్యాలయం నుంచి నూతన ఆవిష్కరణలు రావాలని ఆకాంక్షించారు. త్వరలోనే తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి, ఆర్జీయూకేటీ అధికారులు పాల్గొన్నారు.

ఇప్పపువ్వు లడ్డు తయారీలో నాణ్యత పాటించాలి

నవతెలంగాణ-ఉట్నూర్

ఇప్పపువ్వు లడ్డు తయారీలో నాణ్యత పాటించాలని మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి అన్నారు. సోమవారం మండలంలోని ఎక్స్ రోడ్డు ప్రాంతంలో ఐటీడీఏ పారిశ్రామిక వాడలో ఆదివాసీ ఆహార కేంద్రాన్ని సందర్శించారు. ములుగు జిల్లాలోని ఏటూరునాగారంలో త్వరలో ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఆ జిల్లాకు చెందిన 20 మంది మహిళలు ఈ తయారీ కేంద్రంలో ఇప్పపువ్వులడ్డుల తయారీకి సంబంధించి 3 రోజులుగా అందిస్తున్న శిక్షణలో పాల్గొన్నారు. మహిళలతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పపువ్వు లడ్డుల తయారీ కేంద్రం ఉట్నూర్ కేంద్రంగా మొదటిసారిగా ఏర్పాటు చేశారని, దీనిని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. ఈ లడ్డుతో పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. అక్కడ కూడా లడ్డుల తయారీలో నాణ్యత పాటించాలని తగు సూచనలు, సలహాలు చేశారు. ఆమె వెంట ఆదివాసీ ఆహార సభ్యులు విఠల్ రావ్, బాగుబాయి ఉన్నారు.

గిరి గ్రామాల్లో హోలిపండుగ

నవతెలంగాణ-నార్నూర్

హోలి పండగను పురస్కరించుకుని సోమవారం ఉమ్మడి మండలంలోని గిరిజన ఆదివాసీ గ్రామాల్లో ప్రజలు వీరాంజనేయ ఆలయం ముందు ఘనంగా కామదహనం నిర్వహించారు. మాన్యాపూర్, లోకారి తదితర గ్రామాల్లో గ్రామ పటేళ్ల గ్రామ పెద్దలు గ్రామస్తులు కలిసి కమదహనం నిర్వహించారు. మంటలో చక్కెర బిళ్లలు, కుడకలు, కొబ్బరి కాయలు కొట్టి సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రూపదేవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తోడసం నాగోరావ్, శేఖర్‌బాబు పాల్గొన్నారు.

మహిళలు ఎంతో ఓర్పుగలవారు :జిల్లా ప్రధాన న్యాయమూర్తి

- ఆర్టీసీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఒకవైపు కుటుంబ బాధ్యతలు మోస్తూనే మరోవైపు తమ వృత్తిని అంతే సమర్థవంతంగా నిర్వర్తించడం మహిళలకే సాధ్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్.సునీత అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని డిపో గ్యారేజీలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఉత్తమ మహిళా కండక్టర్లు, రోజువారీగా ప్రయాణించే ప్రయాణికులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. మహిళలు ఎంతో ఓర్పుగలవారని, అన్ని పనులను సమర్థవంతంగా చేయగల శక్తి సామర్థ్యాలు వారిలో మెండుగా ఉంటాయని ప్రశంసించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం జానీరెడ్డి, డిపో మేనేజర్ కల్పన, మహిళ కండక్టర్లు, ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న సూపరింటెండెంట్‌ను సన్మానించిన ఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో సుదీర్ఘకాలం విధులు నిర్వర్తించి, బదిలీపై రెండవ బెటాలియన్‌కు వెళ్తున్న పోలీస్ కార్యాలయం సూపరింటెండెంట్ ఎంఎ జోసిఫిన్ వీడ్కోలు కార్యక్రమాన్ని సోమవారం స్థానిక పోలీస్‌హెడ్ క్వాటర్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హజరై, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1987 సంవత్సరంలో ఉద్యోగంలోకి స్టెనోగ్రాఫర్‌గా అడుగుపెట్టిన కార్యాలయం సెక్షన్ సూపరింటెండెంట్‌గా అంచలంచలుగా ఎదిగిన అధికారి ఎంఎ జోసెఫిన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముఖ్య కార్యాలయంలో చురుకుగా విధులు నిర్వర్తించారని అన్నారు. ఎటువంటి రిమార్కులు రాకుండా తన సర్వీసు 36 సంవత్సరాలతో పాటు నిర్విరామంగా, విజయవంతంగా పూర్తి చేసి బదిలీపై ఆదిలాబాద్ రెండవ బెటాలియన్‌కు వెళ్లనున్నారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ బి.రాములు నాయక్, పోలీస్ ముఖ్యకార్యాలయం ఏఓ యూనిస్ అలీ, సూపరింటెండెంట్లు సులోచన, గంగాధర్, సంజీవ్, సెక్షన్ అధికారులు ఆశన్న, పోతరాజు, మురళి, కొండరాజు, దయానంద్, భారతి, స్రవంతి, లక్ష్మి రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు హోలి సంబురాలు

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నర్సాపూర్ మండల కేంద్రంలోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు హోలి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి మాధురి హోలి పండుగ ప్రధాన్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి హోలి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ-నిర్మల్

టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్‌ను ప్రజల్లోకి వెళ్తే చంపేస్తామని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యాలని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది చాలా దారుమని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ పార్టీల్లో బీసీ నాయకులు ఎదగక పోవడానికి ఇది నిదర్శనమని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీ నాయకులకు సరైన పదవులు రావడం లేదని, ఒకవేళ వస్తే ఇటువంటి భయాందోళనకు గురిచేస్తున్నారని విమర్శించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ నాయకుల జోలికి వస్తే ఉరుకోమని హెచ్చరించారు.

అర్జీదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-నిర్మల్

అర్జీదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు విభాగంలో సోమవారం అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అర్జీదారుని సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిలో దరఖాస్తులను ఇక్కడే పరిష్కారమయ్యే అర్జీలను ఇక్కడికిక్కడే సంబంధిత శాఖలు పరిష్కరించాలన్నారు. పరిష్కారం కానివి రెండు మూడు రోజుల్లో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రతీశాఖలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ మేరకు 6 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్ఓ లోకేష్, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు వేధింపులపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో మహిళా సాధికారిక విభాగం, అంతర్గత ఫిర్యాదుల విభాగం సఖి కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులకు వేధింపులపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి కేంద్ర న్యాయవాదులు మంజుల, సంఘమిత్ర, లావణ్య మాట్లాడుతూ మహిళలు వేధింపుల గురించి తమ కేంద్రంలో నిర్భయంగా చెప్పుకొని, కావాల్సిన సహాయం పొందవచ్చని సూచించారు. వారి వ్యక్తిగత వివరాలను రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అవసరమైతే 181 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. వేధింపులకు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగ్ రామ్ అంతర్వేది, మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ అనిత, అంతర్గత ఫిర్యాదుల విభాగం కన్వీనర్ జోత్స్న, వైస్ ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, సంతోష్ కుమార్, ప్రతాప్ సింగ్, రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దయాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు వచ్చే దరఖాస్తులను రిజిస్టర్‌లో నమోదు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉద్యోగ నియమాకాలకు వచ్చే దరఖాస్తులను రిజిస్టర్‌లో నమోదు చేసి అవకాశాల మేరకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. సోమవారం జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని నిరుద్యోగ యువకులు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రజావాణిలో దరఖాస్తులు రావడం జరుగుతున్న నేపథ్యంలో, అట్టి దరఖాస్తుదారుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి వారి అర్హత మేరకు అవకాశాలను బట్టి ఉపాధి కల్పించాలని కలెక్టర్ ఉపాధి కల్పన కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ గోవర్ధన్‌కు సూచించారు. ఇటీవల పరిణామాల దృష్ట్యా మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఆదిలాబాద్ జిల్లా ఉపాధి కల్పనాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న పనులపై కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీకృత వెజ్-నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులకు సంబంధించిన వివరాలు, పనులు నిలిచిపోయిన కారణాలను సైట్ ఇంజనీర్‌ను అడిగి తెలుసుకున్నారు.

ఆత్మహత్యకు పాల్పడిన వృద్ధురాలిని కాపాడిన యువకుడు

నవతెలంగాణ-బాసర

గోదావరి నదిలో పడి ఆత్మహత్యకు యత్నించిన వృద్ధురాలిని యువకుడు కాపాడినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలంలోని కంజర గ్రామానికి చెందిన రామ్మూర్తి లక్ష్మి వృద్ధురాలు నదిలోని ఉబిలో నుండి నదిలోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడుతుండగా అదేసమయానికి అటు వైపు నుండి వెళ్తున్న మల్యాన్ యోగేష్ గమనించి వృద్ధురాలిని ఊబిలో నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుండగా ఆమె ప్రతి ఘటించడంతో, యంచ సర్పంచ్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో సర్పంచ్ పోలీసులకు స్థానికులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి వెళ్లి బాధితురాలిని రక్షించారు. రెండు నెలల కింద వృద్ధురాలి పెద్దకొడుకు మృతి చెందడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు ప్రయత్నించినట్టు పోలీసులకు వివరించింది. వృద్ధురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, కుటుంబ సభ్యులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించారు. వృద్ధురాలిని కాపాడిన యువకుడిని ఎస్సై మహేష్ అభినందించారు.

కోమటిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి

నవతెలగాణ-ఖానాపూర్ రూరల్

బహుజన వర్గం నుండి ఎదిగుతున్న నాయకుడు చెరుకు సుధాకర్‌ను చంపుతామని బెదిరింపులకు పాల్పడ్డ కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ సంద్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. సుధాకర్‌ను చంపుతామని చేసిన బెదిరింపులు కాంగ్రెస్ అంతర్గత వ్యవహారం కాదనీ అది సామాజిక పెత్తనానికి నిదర్శనమని ఆరోపించారు. పోలీసులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని, కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని ఆయనతో పాటు ఎస్సీ, ఎస్టీ ఐక్యత వేదిక జిల్లా నాయకులు రాసమల్ల అశోక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు జాదవ్ అశోక్ హెచ్చరించారు.

మేదరి కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి



నవతెలంగాణ-బోథ్

మేదరి కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని సోమవారం తహసీల్దార్ అతికొద్దీన్‌కు సొనాల మేదరి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ భారతదేశంలో మేదరి కులం ఎస్సీ, ఎస్టీ జాబితాలలో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జాబితాలో లేకపోవడంతో ప్రభుత్వం వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే తమ సంఘానికి ఎస్టీ జాబితాలో చేర్చకపోవడంతో తమ పిల్లలకు విద్యా, ఉద్యోగంలో వెనక పడటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మేదరి సంఘం నాయకులు దినేష్, నరేష్, గణేష్ పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన కరువు

నవతెలంగాణ-సారంగాపూర్

మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ఫిర్యాదుల విభాగానికి దరఖాస్తులు రాలేవని తహసీల్దార్ సంతోష్‌రెడ్డి తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఉదయం 11గంటలకే కార్యాలయానికి చేరుకొని ఫిర్యాదుల కోసం ఎదురు చూశారు. మద్యాహ్నం ఒంటి గంట అయినా ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని వారు పేర్కొన్నారు. మండల కార్యాలయంలో వినతిపత్రాలు ఇస్తే సమస్యలు పరిష్కారం కావడంలేదని ఒక్కరూ కూడా రాలేదా..? లేదంటే సమస్యలు లేవా..? అన్న చర్చ మొదలైంది. ప్రజల్లో తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కొనసాగుతున్నట్టు అవగాహన కల్పించాల్సి అవసముందని పలువురు పేర్కొన్నారు.

తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మావల మండల కేంద్రంలోని వాఘపూర్ గ్రామంలో సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి డీఈఓ ప్రణీత ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ స్థాయికి చేరాలని, మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని కోరారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరూ 100శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న కార్మికులు సమయపాలన పాటించి మంచి భోజనం పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

మనస్థాపంతో వైద్యురాలి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-నిర్మల్

మనస్థాపంతో ఓ వైద్యురాలు ఆత్మహత్యా యత్నం చేసుకున్న సంఘటన నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ లైన్‌లో గల బాలాజీ ప్రయివేటు ఆస్పత్రిలో బీనా(36) ఈఎన్‌టీ వైద్యురాలుగా గత కొన్ని నెలలుగా పనిచేస్తోంది. విశాఖపట్టణానికి చెందిన బీనా స్థానికంగా ఏఎన్‌రెడ్డి కాలనీలో ఒంటరిగా ఉంటుంది. భర్త విదేశాల్లో ఉండగా, వైద్యురాలిగా విధులు నిర్వహిస్తుంది. అయితే సోమవారం మధ్యాహ్నం మనస్థాపంతో గొంతు కోసుకుంది. ఈ విషయాన్ని విశాఖపట్నంలో ఉంటున్న కుటుంబ సభ్యులకు తెలిపింది. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పని చేస్తున్న బాలాజీ ఆస్పత్రి సిబ్బందికి తెలిపారు. వెంటనే ఆస్పత్రి సిబ్బంది సదరు వైద్యురాలి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. కుటుంబ కలహాల వల్లే ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం. కాగా కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.